www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 03, ఆగస్ట్ 2024 | పేజీలు: 04

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక

## తీర్పు

2 లో



ఫోకస్ న్యూస్‌పై

# విస్తృత చర్చ

ముున్సిపల్ ఛైర్మన్‌పై అసంతృప్తి శీర్షికన కథనం ప్రచురితం..

వనపర్తిలో రాజకీయ పార్టీలు, కౌన్సిలర్లు, సామాన్యులు, అధికారు లలో విస్తృత చర్చ..




వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**వనపర్తి మునిసిపల్ ఛైర్మన్‌పై అసంతృప్తి** రాజుకుంటుందనే కథనంతో ఛైర్మన్ తో పాటు అతని అనుచరుల్లో ఈ కథనం వణుకు పుట్టించింది. అలాగే సామాన్యుల నుంచి మొదలుకొని అధికార పార్టీ నాయ కులు, కౌన్సిలర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మునిసిపల్ పరిధిలో ఎక్కడ చూసినా ఫోకస్ న్యూస్‌ను ప్రస్తావిస్తూ ఎవరికి తోచిన రీతిలో వారు విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. గత నాలుగు నెలలుగా కౌన్సిలర్లు, అధికారులు ఎదుర్కొంటున్న సమస్యను ఫోకస్ న్యూస్ కళ్ళకు కట్టినట్లుగా ప్రచురించిందని ప్రశంసలు కురిపించారు. ఈ క్రమంలో మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకల మహేష్ ఫోకస్ న్యూస్ కథనాన్ని తప్పు పట్టేందుకు కౌన్సిలర్లతో చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు తెలుస్తోంది. పలువురు అధికారులు, సిబ్బంది సైతం ఛైర్మన్ వైఖరి సరిగ్గా లేదని వాస్తవాలను విపులంగా ప్రచురించారని ఫోకస్ న్యూస్‌పై విశ్వాసం వ్యక్తం మిగతా 2లో..

సీసీ కెమెరాల ఏర్పాటు

# అభినందనీయం

- ఘనంగా అరుణ్ యాదవ్, అజిత్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..
- ముఖ్య అతిథిగా హాజరైన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్..

2 లో..





ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా

## జీవీ రమేష్

- ప్రధాన కార్యదర్శిగా చింతల నిర్మల రెడ్డి
- రాష్ట్ర ట్రస్మ అధ్యక్షులు సాదుల మధుసూదన్

➤ వివరాలు 02లో..

# ఫోకస్ న్యూస్‌పై విస్తృత చర్చ

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. ఫోకస్ న్యూస్‌లో ప్రచురితమైన కథనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు, ఇతర నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య తీవ్రతను వివరించినట్లు తెలిసింది. ఈ క్రమంలో నేడు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై మునిసిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తుండడంతో అధికార పార్టీలోని అసంతృప్తులు, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు సైతం చైర్మన్ వైఖరిని తూర్పార భట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమరుల త్యాగఫలం

**మెదక్ ప్రతినిధిసిహెచ్ దయానంద రెడ్డి( నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 2:** పాపన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాన చౌరస్తా వద్ద ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ద్వారా తొలి తీర్పు వచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎమ్మార్పీఎస్ పోరాటం మాదిగల అమరవీరుల త్యాగఫలం వారికి అంకితం అనంతరం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫౌండర్ అల్లారం రత్నయ్య మాదిగ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాత రాజు మాట్లాడుతూ.. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ భారత రాజ్యాంగంలో పొందవలసిన హక్కు అని ఎస్సీ లోని 59 కులాలకు సమానత్వం మని గుర్తు చేశారు. దండోల్ల సామెల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీకి, కిషన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎంఎస్పి మెదక్ జిల్లా అధ్యక్షులు ఉషన్న గల మురళి మాదిగ మాట్లాడుతూ.. వర్గీకరణ అంశాన్ని సాధించుకున్న సందర్భంలో ఎస్సీలోని 59 కులాలు మరియు మాల సోదరులు అందరూ కలిసి మనకు రావలసిన రాజకీయ వాటలో ప్రత్యేకమైన పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ పెట్ ఎరుపుల దాసయ్య, మాదిగ మాజీ సర్పంచ్ మెదక్ ఎమ్మార్పీఎస్ నాయకుల చిన్నారుల లక్ష్మణ్, మాదిగ అల్లారం సుమన్, మాదిగ దుర్గయ్య, మాదిగ దండోల్ల సామెల్, మాదిగ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 02:** కంటోన్మెంట్ ఒకటో వార్డులోని జయనగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. బోయిన్ పల్లి యాదవ సంఘం నాయకుడు, కాంగ్రెస్ నేత అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సి.సి కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... హుండీ లో చోరీలు జరుగుతున్న నేపథ్యంలో



ఏలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉండాలంటే సిసి కెమెరా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వీటిని అందించిన అరుణ్ యాదవ్ కు జంపన కృతజ్ఞతలు తెలిపారు. మరి అదే విధంగా అరుణ్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అజిత్ కళ్యాణ్ వాల్మీకి జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు టింకు గౌడ్, అంబేద్కర్ హౌట్స్ అధ్యక్షుడు అశోక్, అనిల్, శశి, జ్ఞాన్ ప్రకాష్, సులేమాన్, అజయ్ పాల్గొన్నారు.



# ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాలను జయప్రదం చేయండి

- గోడ పత్రికను విడుదల చేసిన గిరిజన సంఘం నేతలు

**(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఆగస్టు 2**

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాల గోడ పత్రికను విడుదల చేసారు. ఈరోజు హైదారాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లతో పాటు రాష్ట్ర నాయకులు వి రాంకుమార్,రఘు నాయక్,గోపి నాయక్,వినోద్ నాయక్, గోర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాలలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని సైతం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు, విద్య, ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు.ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న గిరిజన తెగల జీవన విధానం, సంస్కృతి, ఆచారాలు, ఆహారఅలవాట్లపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు,చట్టాలను కాలరాస్తూ 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవంతంగా అడవుల నుండి గెంటివేయబడతారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.



## ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా

# జీవీ రమేష్

- ప్రధాన కార్యదర్శిగా చింతల నిర్మల రెడ్డి
- రాష్ట్ర ట్రస్మ అధ్యక్షులు సాదుల మధుసూదన్

**నేటి ఫోకస్ న్యూస్, మేడ్చల్:** మల్కాజిగిరి జిల్లా ట్రస్మా ఎన్నికలను ఎస్‌విఎం హెూటల్ లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో రాష్ట్ర నాయకుల ఆధ్వర్యలో నిర్వహించడం జరిగినది. జిల్లా అధ్యక్షులుగా జి వి రమేష్ ( ముద్ర స్కూల్) , ప్రధాన కార్యదర్శి గా సి హెచ్ నిర్మలా రెడ్డి ( విజ్ఞాన్ స్కూల్), కోశాధికారి గా ఎస్ రమేష్ నియమించ బడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ట్రస్మ అధ్యక్షులు ఎస్ మధుసూధన్, కార్యదర్శి ఎన్ రమేష్ కోశాధికారి పి రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... నూతనంగా నియమించ బడ్డ జిల్లా పిఎస్‌టిలు సమన్వయం తో అందర్నీ కలుపుకొని, ముందుకు సాగుతూ, ట్రస్మ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. తదనంతరం ట్రస్మా రాష్ట్ర ఎలక్షన్ కమిటీ నియమించిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు సతీష్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్ గారులు పిఎస్‌టి లకు నియామక పత్రాలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, భోల్లం శ్రీకాంత్, సాధుల బీరప్ప, ఎంఐ.గుల్నాని, ఎం.శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి సతీష్ కుమార్, రాదా కృష్ణ, భీమ్ రెడ్డి, బాబు రావు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీకాంత్, శ్యామ్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాత్మక తీర్పు

**– మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దళిత నాయకులు ఇంద్రన్న, భాను మాదిగ**

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటకి ఫలితం లభించింది ఎన్నో దశాబ్దాల కల నెరవేరింది ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగింది ఎంతోమంది ఎమ్మార్పీఎస్ నేతల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని దళిత సంఘాల నాయకులు ఇంద్రన్న మాదిగ, లద్ద భాను మాదిగ అన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

## శ్రీమాన్ తుల్జారాం సింగ్ ఠాకూర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం

**ఫోకస్ న్యూస్, (సదాశివపేట్)–ఆగస్ట్2:**
సదాశివపేట .. శ్రీమాన్ తుల్జారాం సింగ్ ఠాగూర్ ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్ర వారంనాడు ముని పల్లి మండల్ కంకోల్ లక్ష్మీ కన్వెన్స్ లోహారంజి క్రికెట్ అసోసియేషన్ సదాశివపేట. ఫౌండేషన్ తాం డూర్. అనంత సాహితి సంస్కృతిక వేదిక వికారాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత అధికారులు. బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన శ్రీమాన్ తుల్జారామ్ సింగ్ ఠాకూర్ శశికళ దంపతులను శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత40 సంవత్సరాలుగా విధి నిర్వహణలో మంచి సేవలు అందించిన వ్యక్తి. విద్యుత్ ఏ ఈ గా తనదైన శైలిలో గుర్తింపు పొందిన ఆయన సమాజ సేవ కార్యక్రమాలు. నిర్వహించిన గొప్ప వ్యక్తి అన్నారు ఆయన ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయువుఆరోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. తుల్జారంసింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఉద్యోగ విధి నిర్వహణలో మనము చేసినమంచిపనులే గుర్తింపునిస్తాయని. రానున్న రోజులలో తన వంతుగా సమాజ సేవ కార్యక్రమంలో కొంత సమయం కేటాయించి నా వంతు సహకారం అందిస్తామన్నారు.





# పిఎంఆర్ డెవలపర్స్ సమక్షంలో ఘనంగా పూలిమామిడి మమత జన్మదిన వేడుకలు

**ఫోకస్ న్యూస్ (సదాశివపేట్)–ఆగస్టు2:**
కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పి.ఎం. ఆర్ డెవలపర్స్ అధినేత సతీమణి పులిమామిడి మమత గారి 35 వ జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులిమామిడి రాజు గారు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. మృధు స్వభావం, సేవాభావం కలిగిన వ్యక్తి , నిరుపేదలకు తగిన సహాయం అందించడం, బిజినెస్ లోనూ అన్న గారికి పలు సూచనలు, సలహాలు ఇస్తూ, తన భర్త అడుగు జాడల్లో నడుస్తూ కరోనా సమయంలో ఎంతో మందికి వారు సహాయాన్ని అందించారని, అనారోగ్యంతో బాధ పడుతున్నటువంటి వారికి చేయూతనందిస్తున్నారని, ప్రజా సేవే లక్ష్యంతో ముందుకు కొనసాగుతున్నటు వంటి తరుణంలో ఆమె చేసిన సేవకు గాను త్వరలో సేవా రత్న అవార్డు అందుకుంటారని , రానున్న స్థానిక ఎన్నికలలో మా అక్క పులిమామిడి మమత పోటీ చేయనున్నట్లు పిఎంఆర్ యువసేన నాయకులు తెలియపరచడం జరిగింది. మన అక్క గారు ఎల్లప్పుడూ చిరునవ్వుతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవను అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాగం అనిల్, చిన్న,గుణాకర్, తాలెల్మ రాము, వెంకట్, మనోజ్, మధు, లక్ష్మి, ప్రవీణ్, శరత్, మలాన్, బాల్ రాజ్ , యాదన్న, అఖిల్, నరేష్, వీరేశం, మణి, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.





# హజ్రత్ సయ్యద్ నసీరుద్దీన్ షా ఖాద్రీ దర్గా వేడుకలకు హాజరైన నేతలు

**– హాజరైన ఎమ్మెల్యేలు మాధవరం శ్రీ గణేష్, కార్పొరేటర్ ముద్దం**

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 02:**
మత సామరస్యానికి ప్రతీక అయిన ఉర్స్ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బబ్లు లెవెన్ ఆర్గనైజేషన్ వారు ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి, తదితరులు హాజరయ్యారు. నిర్వాహకులు ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం నిర్వాహతో కలిసి ముఖ్య అతిథులు చిందులు వేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉర్సు ఈ షరీఫ్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహలను వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బల్వంత్ రెడ్డి, శరత్, ప్రతాప్, నిర్వాహకులు బబ్లుబాయ్, సామ్సన్ బాయ్, మహమ్మద్ హుస్సే న్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చిన తొర్రూర్ సహాయక కార్మిక శాఖ ఆఫీసర్ సన్మానం

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–ఆగస్టు 02:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా బదిలీపై వచ్చిన తొర్రూర్ సహాయక కార్మిక శాఖ ఆఫీసర్ భూక్య రవి మహబూబాబాద్ జిల్లా బిల్డింగ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు శివరాత్రి ఉప్పలయ్య శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణం అని ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి కార్మిక శాఖను మంచి పేరు తీసుకురావాలని సూచించారు... కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయ సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సన్మానం కార్యక్రమానికి పాల్గొన్న నాయకులు ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొమ్మరాజుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పోరాటానికి ఫలితం లభించింది

**-బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తిలో నెలకొన్న పలు సమస్యలపై బిజెపి చేపట్టిన పోరాటాలకు ఫలితం లభించిందని పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందిస్తూ రెండు కోట్లు మంజూరు చేయించారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి బస్టాండ్లలో మరుగుదొడ్లు కనీస సౌకర్యాలు లేవని విజ్ఞప్తి చేయగా డిపో మేనేజర్ ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొంది రెండు రోజుల్లో సులబ్ కాంప్లెక్స్ కు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారని అన్నారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోవడం వల్ల సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా పది రోజులలో సమస్యను



పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తాము చేపట్టిన పలు డిమాండ్లపై ఎమ్మెల్యే తో పాటు అధికారులు స్పందించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత యాదవ్, సరోజా యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము శామ్యూల్, బాబురావు కిసాన్ మోర్చా జిల్లా నాయకులు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు, మరికొందరికి జరిమానా

**-పట్టణ ఎస్సై జయన్న**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఉదంతంలో ఒకరికి జైలు శిక్ష మరికొందరికి జరిమానా విధించినట్లు పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామానికి చెందిన రాజు మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఆయనకు జడ్జి రెండు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. అలాగే వనపర్తి పట్టణానికి చెందిన సందీప్ కుమార్, పోలికపాడు గ్రామానికి చెందిన తిరుపతయ్య, పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన రాములు, పానగల్ మండలం రాయినిపల్లి గ్రామానికి చెందిన రాజు, బండపల్లి గ్రామానికి చెందిన రాములు కు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై జయన్న తెలిపారు.

# జూకల్ శివారులోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో తీవ్ర నీటి సమస్య



ఫోకస్ న్యూస్ ( నారాయణఖేడ్ ) ఆగస్ట్ : 2

నారాయణఖేడ్ మండలంలోని జూకల్ శివారులోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో తీవ్ర నీటి సమస్య ఉందని గుట్టపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మెన్ గుట్టపు మచ్చేందర్ . దృష్టికి పెరెంట్ కమిటీ చైర్మన్ బంగార్రాజు, వైస్ చైర్మన్ నర్సాపూర్ శంకర్ సభ్యులు ఉప్పల నర్సింహులు, గంగ్వార్ సంజీవ్ తీసుకువచ్చి నందున నేడు పాఠశాలకు విచ్చేసిన వారిని ఘన స్వాగతం పలికిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు. మొదట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే జీవితం మొదలవుతుందని అది గమనించిన వారు మహనీయులవుతారని ప్రతి ఒక్కరూ మంచి లక్ష్యాలను పెట్టుకొని రోజుకు రోజు జోడించుకుంటూ తమ లక్ష్యం వైపు సాగాలని అన్నారు. పాఠశాలలో ఉన్న నీటి సమస్యను బోరు మోటారు ఏర్పాటు చేసి తీరుస్తానన్నారు. అనంతరం వారిని సన్మానించిన పాఠశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి పేరెంట్స్ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.



# జనగామ జిల్లాలో విషాదం

**ప్రమాదవశాత్తు స్కూలు బస్సు కింద పడి విద్యార్థి మృతి**

నేటి ఫోకస్ న్యూస్ ఆగస్టు 02

స్కూల్ బస్సు దిగుతుండగా బ్యాగు బస్సుకు తట్టుకొని వెనుక టైర్ కింద పడిపోయిన బానోతు వరుణ్ తలపై నుంచి టైరు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న విద్యార్థి తల్లిదండ్రులు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే సంఘటన జరిగిందని బస్సు అద్దాలు ధ్వంసం చేసారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ద్యారపోగు వెంకటస్వామికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 56వేల చెక్కు ను పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆదేశించడంతో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ తో కలిసి బాధితులకు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసి ఈరపోగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో "శ్రీ తులసి మండల సమాఖ్య 8వ వార్షిక మహాసభ"




పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 02

ఎమ్మెస్ అధ్యక్షురాలు దంతాలపల్లి రేణుక గారి అధ్యక్షతన జరిగినది. ఇట్టి సమావేశానికి గౌరవ డిపిఎం గడ్డం శ్రీనివాస్ (ఐబి మరియు బ్యాంకు లింకేజీ) గారు. గౌరవ డి పి యం చంద్రశేఖర్ (నాన్ ఫామ్ గారు) శ్రీనిధి ఆర్ఎం మధు గారు. శ్రీనిధి మేనేజర్ సంధ్యా గారు. ఏపిఎం రమణ చారి గారు హాజరు కావడం జరిగింది. సమావేశంలో ఎమ్మెస్ ఆడిట్ నివేదిక చదివి వినిపించడం జరిగింది. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి గౌరవ డిపిఎం గడ్డం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సంఘాలలో పొదుపులు పెంచాలని. ఎస్ పి ఏ బకాయిలు లేకుండా చేయాలని. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని. మహిళలకు రక్తహీనత లేకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలని క్రమం తప్పకుండా ఎస్ హెచ్ జి మరియు వివో మీటింగులు ఏర్పాటు చేసి మండలంలోని అన్ని వివోలు ఏ గ్రేడ్ లో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిలు జి. సుధాకర్. ఎస్. సుజాత. ఎం. పద్మమ్మ. బి. సుధాకర్. ఎమ్మెస్ కార్యదర్శి భద్రమ్మ. ఎమ్మెస్ కోశాధికారి స్వాతి. ఎం ఎస్ ఏ ఆశాలత. ఆపరేటర్ అనిల్. అన్ని గ్రామాల నుండి వచ్చిన వివోఏలు. వివో ఓబి లీడర్లు. మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు

## పిల్లల బంగారు భవిశ్యత్తు కు బాటలు వేద్దాం

## చిన్న పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న యాజమాన్యం పై కేసులు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 02

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ మరియు జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం అపరేషన్ ముస్కాన్ -%౧% అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య గారి నేతృత్వంలో 20 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగింది. ఇందులో 2 మంది అమ్మాయిలు ఉండగా 18 మంది బాలురు ఉన్నారు.. వారిని %జఔజ, ణజూూ% వారికి అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు



హాజరు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం 05 మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటిని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుక బట్టీలు,నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హోటల్స్‌లో, రైల్వే, బస్సు స్టేషన్‌లు, బిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని, బాల కార్మికులుగా కొనసాగినవారు. వీరికి సరైన విద్య లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిపోతున్నారన్నారు. పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని, ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని..! చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని..! కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందిని..! బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

## తులసి షాపింగ్ మాల్ ప్రారంభించిన చైర్ పర్సన్ . అపర్ణ శివరాజ్ పాటిల్

ఫోకస్ న్యూస్ ( సదాశివపేట్) ఆగస్టు : 2



సదాశివపేట పట్టణంలోని శాస్త్రి రోడ్ లో తులసి షాపింగ్ మాల్ గుజ్జరి మహేష్. ప్రవీణ్ కుమార్. వంశీకృష్ణ. వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పురపాలక సంఘం చైర్ పర్సన్ అపర్ణ శివ రాజ్ పాటిల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యువత స్వశక్తితో ముందుకు పోవాలని అప్పుడే ఆర్థికంగా ఎదుగుతారు అన్నారు. వస్త్ర రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటించి అందరికీ అందుబాటులో ఉండే ధరలతో అమ్మకాలు జరపాలన్నారు. తులసి టెక్స్టైల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత గోపాల్ .ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్. పట్టణ కౌన్సిలర్లు ఈలియా షరీఫ్. విద్యాసాగర్ రెడ్డి. ఇంద్ర మోహన్ గౌడ్. సాతాని శ్రీశైలం వీరేశం. మోబిన్. మధునాల నరసింహులు బంధుమిత్రులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉర్స్ ఈ షరీఫ్ వేడుకలు



## హజ్రత్ సయ్యద్ నసీరుద్దీన్ షా ఖాద్రీ దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 02:

మత సామరస్యానికి ప్రతీక ఉర్స్ ఉత్సవ వేడుకలని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. శుక్రవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నందమూరి నగర్ లోని ఉర్స్ ఈ షరీఫ్ వేడుకల్లో భాగంగా దర్గా హజ్రత్ సయ్యద్ నసీరుద్దీన్ షా ఖాద్రీ దర్గా వేడుకలకు జంపన్న ప్రతాప్ ముఖ్య అతిథి గా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఆయనను ఆశీర్వదించి



సన్మానించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ..మత సామరస్యానికి ప్రతీక ఉర్స్ ఈ షరీఫ్ అని, ఈ వేడుకల్లో మతాల కచ్చితంగా పాల్గొంటారని, మరియు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కూరగాయల మార్కెట్ మాజీ డైరెక్టర్ అరుణ్ యాదవ్, షకీబ్, మౌలా, జావేద్, అమీర్, తదితరులు పాల్గొన్నారు..

## బోనాలు దర్గా వేడుకలకు హాజరుకావాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ఆహ్వానం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 02:

కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలని,



భారతీయుల ఐక్యత చాటి చెప్పాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించే ఉర్సు మరియు బోనాల జాతర ఆహ్వాన పత్రికలను శ్రీ గణేష్ కు అందజేసిన వివిధ దర్గా, దేవాలయ నిర్వాహకులు. సారీ ఆహ్వానం మేరకు హాజరవుతారని శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయిన్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, పార్టీ నాయకులు వివిధ ఆలయాల, దర్గా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## తంగడపల్లి లో వైభోవేతంగా బోనాల ఉత్సవాలు

ఫోకస్ న్యూస్( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్ట్ : 2

సదాశివపేట మండల పరిధిలోని తంగేడి పల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో గ్రామదేవతల అయినా పోచమ్మ. ఎల్లమ్మ .భవాని మాత. తదితర గ్రామదేవతలకుబోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాలు. పోతురాజు విన్యాసాలు శివసత్తుల పూనకాలఆటపాటల తో. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూర్యోదయ డెవలపర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇప్పపల్లి నర్సింలు. మాజీ సర్పంచ్లు జగదీశ్వర్. గాండ్ల సిద్ధన్న మాజీ ఉపసర్పంచ్ మడియాల స్వామి. శేఖర్ .గిరి .రాజు. రాములు. జలీల్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నూతన సంగారెడ్డి పట్టణ, ఫోటో వీడియో గ్రాఫర్ అధ్యక్షుడిగా శ్రీ బాలాజీ సతీష్

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్ట్ : 2





సంగారెడ్డి పట్టణ మరియు మండల ఫోటో వీడియో గ్రాఫర్ నూతన అధ్యక్షుడినీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ గారు కోశాధికారి ప్రభాకర్ గారు సంగారెడ్డి పట్టణ పెద్దలు, సలహాదారుల సమక్షంలో శ్రీ బాలాజీ సతీష్ గారిని, పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

ప్రధాన కార్యదర్శిగా భూమయ్య గారు కోశాధికారిగా మురళి గారు, జాయింట్ సెక్రటరీగా లక్ష్మణ్ గారు, రాజుగారు ఉపాధ్యక్షునిగా ఆంజనేయులు, యాదగిరి గాళ్లను. ఏకగ్రీవంగా పెద్దలు, సలహాదారుల నిర్ణయంతో జిల్లా అధ్యక్షులు పైవారిని ప్రకటించడం జరిగింది. నూతనంగా ఎన్నుకొన్న అధ్యక్ష ,కార్యదర్శ కోశాధికారులను, జిల్లా పక్షాన ఘనంగా సన్మానించడం, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కొండాపురం జగన్ గారు, సంగారెడ్డి పెద్దలు ప్రభు, అప్ప ,గోపాల్, సురేందర్, మాజీ పట్టణ అధ్యక్షులు నర్సింలు, రవి, రాజేష్ మరియు తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొని అనంతరం ఆషాడమాసం వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నుండి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొనడం జరిగింది..